1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | సెప్టెంబర్ 10, 2023 | www.navatelangana.com

వ్యాపారాలకు అనుమతులివ్వద్దని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అన్య రాష్ట్రాల వ్యాపారులకు నార్కట్‌పల్లి పట్టణంలో అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ నార్కట్‌పల్లి పట్టణ వ్యాపార అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నకరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు బోడ వెంకన్నగౌడ్ మాట్లాడారు. మార్వాడి వ్యాపారస్తులకు పట్టణంలో వ్యాపారం చేసుకోవడానికి అనుమతులు ఇవ్వద్దని పట్టణంలో ఉన్న అందరూ వ్యాపారస్తులు ఏకగ్రీవ తీర్మానము చేసినట్లు పేర్కొన్నారు. ఈ తీర్మానానికి బలం చేకూరుస్తూ పట్టణంలో ఇతర రాష్ట్రాల వారికి అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపార అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బెల్లి దశరథ, బోయపల్లి శ్రవణ్‌గౌడ్, ఉపాధ్యక్షులు కొప్పు అంజన్‌గౌడ్, రమేష్‌రెడ్డి, కనకారావు, సత్యనారాయణ, శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్ చారి మహేంద్ర కుమార్, లింగస్వామి, శివరాం జి రమేష్ వీర కుమార్ శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

చేనేత జీవితాలలో వెలుగుల్నింపాలనదే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు



చేనేత జీవితాలలో వెలుగుల నింపాలన్నదే కేసీఆర్ లక్ష్యమని చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు అన్నారు. చేనేత మిత్ర' ద్వారా ప్రతి మగ్గం కార్మికుడి బ్యాంకు ఖాతాలో నెలకు రూ.3 వేలు పడుతుండటంతో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఫోటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం శివయ్య , జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోకు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చెరుకు కృష్ణయ్య , కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు చిలుకూరి మధు, చెరుకుపల్లి లక్ష్మయ్య, పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు మిర్యాల మధుకర్, చెరుకు సత్యనారాయణ, రవిరాల కుమారు, పూల వెంకటేశం, కర్నాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సాయుధ పోరాట వారోత్సవాలు

- ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి
- విలేకర్ల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేటి నుంచి 17 తేదీ వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా విరోచితంగా పోరాటం చేసి 4,500 మంది ప్రాణబలిదానాలు చేశారని, అంత గొప్ప పోరాటాన్ని కొన్ని పార్టీలు స్వార్థం కోసం, రాజకీయంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. వాస్తవానికి తెలంగాణ రాజ్యాన్ని భారత ప్రభుత్వంలో విలీనం చేశారని దాన్ని వదిలేసి విముక్తి, విద్రోహం, విమోచనం పేరిట రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఆనాడు జరిగిన పోరాటం వర్గ పోరాటమని వ్యక్తి చాకిరికి వ్యతిరేకంగా, దున్నే వాడికి భూమి ఇవ్వాలని నినాదంతో పోరాటం నిర్వహించారన్నారు. నాడు జరిగిన పోరాటాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వమే సెప్టెంబర్ 17న విలీన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వారం రోజులపాటు వీర తెలంగాణ సహిత పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 10న ఐలమ్మ వర్ధంతి నిర్వహిస్తామన్నారు. మిర్యాలగూడ నియోజవర్గంలో సాయిధ పోరాటంలో పాల్గొన్న వారిని వారోత్సవాల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని గూడూరు తడకమళ్ళ, మాడుగులపల్లి మండలంలోని పాములపాడు, ఆగమొత్కూరు, వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామాలలో వారోత్సవాల సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 17న విలీన దినోత్సవం సందర్భంగా నాటి పోరాటంలో



పాల్గొన్న వారిని సన్మానించనున్నట్లు తెలిపారు. ఆ రోజు పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు రైతు సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు పిల్లుట్ల సైదులు, బాలాజీ నాయక్, బాబు నాయక్, వెంకట్‌రెడ్డి, పాషా తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : సెప్టెంబర్ 10 నుండి 17వ తేదీ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిపే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన పార్టీ గ్రామశాఖ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ నాయకులు నాతి వెంకట్రామయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నెలికంటి నర్సింహా, శాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు అరూరి శంభయ్య, మామిడి రాములు, దేశగోని లింగస్వామి, లింగయ్య, సత్తయ్య, సంజీవ, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారించండి మహాప్రభో...!

- నందికొండలో యథేచ్ఛగా సంచారం
- నియంత్రణలో యంత్రాంగం నిర్లక్ష్యం
- కుక్క కరవడంతో కోమాలోకి చిన్నారి
- ఐసీయూలో చికిత్స, ప్రాణాపాయస్థితిలో బాలిక
- ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకలు

మొరిగే కుక్క కరవదంటారు. కానీ ఇప్పుడు మొరగని కుక్కలే కాదు.. మొరిగేవి సైతం పిక్కలు పట్టుకుని పీకుతున్నాయి. రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం ప్రజల్ని వెంటపడి మరీ కరుస్తున్నాయి. నడిచి వెళ్లేవారే కాదు ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వారినీ వదలడం లేదు. శునకాల దెబ్బకు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. కుక్కల బెడద నివారించండి మహాప్రభో అని ప్రజలు అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా వారిలో ఏమాత్రం చలనం లేదు.

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ పట్టణంలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తూ పిచ్చికుక్క కాటుకు గురై ఆస్పత్రి పాలైన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. నందికొండ హిల్ కాలని, పైలాన్ కాలనీలో పిచ్చి కుక్కలు స్వైరవిహారం చేస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గత ఆగస్ట్ 16వ తేదీన హిల్ కాలనిలో పిచ్చికుక్క స్వైరవిహారం చేయడంతో ఒక మహిళ, ఐదేండ్ల చిన్నారి నిహారిక తీవ్రంగా గాయపడగా.. మహిళను కోరకగా చిన్నారి నిహారికా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండ పట్టణంలోని నాగం వర్షిత్ మల్టీ స్పెషాలిటీ దవాఖానలో కుటుంబ సభ్యులు చేర్పించారు. కుక్క కాటు విషం తలకెక్కడంతో చిన్నారి ఐసీయూలో చికిత్స పొందుతుంది. ఇంకా చిన్నారి ఆరోగ్యం విషమంగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. నందికొండ మున్సిపాలిటీలోని హిల్ కాలనీ కెనల్స్ ఏరియాలో పిచ్చికుక్క నానా బీభత్సం సృష్టించి కాలనీవాసులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. అంతేకాకుండా నందికొండలో పలు చోట్ల ఇలాంటి సంఘటనలు సర్వ సాధారణంగా మారాయి. పలుమార్లు అనేక మంది కుక్కకాటుకు గురవుతున్నారు.



బెంబేలెత్తుతున్న ప్రజలు..

నందికొండలో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాత్రి అయ్యేసరికి రోడ్డు మీద ప్రయాణం నరకంగా మారుతోంది. వీధి కుక్కలను నియంత్రించాల్సిన అధికారులు నామమాత్ర చర్యలతో కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాలు ఇతర సంస్థల నుంచి వచ్చిన సూచనలను సాకుగా చూపుతూ.. ప్రత్యామ్నాయ చర్యలు కూడా తీసుకోవడం లేదు.

నియంత్రణకు చర్యలేవి..

వాస్తవానికి వీధి కుక్కల నియంత్రణకు ఉన్నత న్యాయస్థానం నిర్దిష్ట సూచనలు చేసింది. కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించి క్రమంగా వాటిలో సంతానోత్పత్తిని తగ్గించే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించింది. పిచ్చికుక్కలను మాత్రమే లేకుండా చేయవచ్చు. అధికారులు మాత్రం కాగితాల్లోనే పనులు చేశామంటూ చూపుతున్నారని మున్సిపల్ అధికారులు, ప్రజప్రతినిధులు చూసిచూడనట్లు వ్యవహరించడంతో వీధి కుక్కలు చెలరెగిపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నివారణ చేపట్టాల్సిన అధికారులు చేతులెత్తేశారు

కొమ్ము రాందాస్



నందికొండ మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్న అధికారులు పాలకులు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలి. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూసే బాధ్యత మున్సిపల్ అధికారులు పాలకులపై ఉంది.

కుక్కల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం

మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి

నందికొండలో కుక్కల సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డి అన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ ప్రకారం వెటర్నరీ డాక్టర్లతో కో ఆర్డీనెట్ చేసుకొని డాగ్ క్యాచర్స్‌ను పిలిపించి కుక్కల సమస్యను అధిగమిస్తామన్నారు. ఇదే విషయంపై మున్సిపాలిటీ పాలకవర్గంతో చర్చిస్తున్నట్లు తెలిపారు.

మాదిగల సుదీర్ఘ పోరాటానికి న్యాయమైన ముగింపునివ్వాలి

- ఎంపీ కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

29 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న సుదీర్ఘ మైన పోరాటానికి న్యాయమైన ముగింపు పలకాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈనెల 18 నుంచి 22 వరకు జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ ముందు ఎంఆర్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలను మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నల్లగొండ జిల్లా కందుకూరి సోమన్న మాదిగ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్షను సహకారం చేసేలా కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలు ప్రధాన మంత్రికి లేఖ రాసి పార్లమెంటులో మాదిగల పక్షాన మాట్లాడాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్షలో కూడా తాను పాల్గొంటూ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బోడ సునీల్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఈ దీక్షలకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ, ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ ఎరిగి శ్రీశైలం మాదిగ, ఎంఎస్పి నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ చిన్న మాదిగ, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొమిరే స్వామి మాదిగ, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి గడుసు సైదిస్ , మునుగోడు నియోజకవర్గపోలేని యాదయ్య మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జీడిమెట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర గ్రంథం ఖురాన్ ప్రపంచానికి మార్గదర్శకం

పవిత్ర గ్రంథం ఖురాన్ ప్రపంచానికి ఒక మార్గదర్శకమని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినయిర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ మదీనా మస్జిద్‌లో జరుగుతున్న రెండవ అఖిల భారత ఖురాన్, అజాన్ పోటీలకు శనివారం ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారి 2010 సంవత్సరంలో ఖురాన్ పోటీలు



నిర్వహించినప్పుడు ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను నల్లగొండ శాసన సభ సభ్యుడిగా మంత్రి హెూదాలో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. చిన్నపిల్లలు కూడా పేజీల కొద్దీ ఖురాన్ చదవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఖురాన్ ఒక విశ్వాసాన్ని, ఐక్యతను, వ్యక్తిగత జీవితంలో వృద్ధిని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఖురాన్ పోటీలు నిర్వహిస్తూ యువతలో ఒక అంకితభావం పెంపొందించడం గొప్ప విషయం అన్నారు. ఖురాన్, ఆజాన్ పోటీల విజయవంతం కోసం రేయి పగలు కృషి చేస్తున్న ఖిరాత్ కమిటీ ప్రత్యేకించి హాఫిజ్ ఖారి మొహమ్మద్ నిజాముద్దీన్ పట్టుదలను ఎంపీ కొనియాడారు. పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా అవార్డు గ్రహీత, కార్యక్రమ ముఖ్య జడ్జి ఖారి మొహమ్మద్ అలి ఖాన్ ఎంపీ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన సీఎం

ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యోగులకు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించడని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ సమగ్ర శిక్షా కాంటాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్షలను శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగులను శ్రమ దోపిడి చేస్తున్నాడని ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టు ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.



పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కన్నెకల్, నారాయణపురం, కేశవాపురం, ధర్మపురం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కన్నేకల్, కేషవపురం గ్రామాలలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన 12 లక్షల అరవై వేల రూపాయలతో నిర్మించిన వైకుంఠధామాలను ప్రారంభించారు. అదేవిధంగా ఎస్డిఎఫ్ నిధుల ద్వారా కాన్నేకల్ నారాయణపురం, ధర్మపురం గ్రామాలలో 20 లక్షలు చొప్పున మంజూరైన నిధులతో నిర్మించబడిన సిసి రోడ్లను ప్రారంభించారు. కన్నేకల గ్రామంలో 22 లక్షల రూపాయలతో నిర్మించబడిన రైతు వేదిక ప్రారంభోత్సవంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పగిళ్ళ సైదులు, పిడమనూరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏళ్ల పిచ్చిరెడ్డి, కన్నేకల్ సర్పంచ్ కాటేపల్లి సరిత వెంకన్న, ధర్మపురం సర్పంచ్ చింతరెడ్డి మహేశ్వరి యాదగిరిరెడ్డి, నారాయణపురం సర్పంచ్ ఆవులు అనిత వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కవిటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

'ట్రాఫిక్ కానిస్టేబుల్‌ని ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల హైదరాబాద్, విజయవాడ, భువనగిరి రోడ్డు క్రాసింగ్ వద్ద ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉంచి ట్రాఫిక్‌ని కంట్రోల్ చేయాలని శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను చరవాణి ద్వారా ఈ ప్రదేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల తీవ్రతను వివరించారు. గతంలో కూడా మున్సిపల్ పాలకవర్గం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉండేటట్లు చూస్తామని హామీనిచ్చారని తెలిపారు.

జిల్లా సాధనకు ఐక్య కార్యాచరణ అవసరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లా సాధనకు ఐక్య కార్యాచరణ అవసరమని జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, జ్వాలా వేంకటేశ్వర్లు, సిద్దు నాయక్ అన్నారు. శనివారం స్థానిక ఎన్ఎస్పి అతిథి గృహంలో జరిగిన జిల్లా సాధన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లా ఏర్పాటు అవశ్యకత ప్రజల్లో బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎన్నో డివిజన్, మండలాలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం జిల్లా ఏర్పాటు చేయడంలో ఎందుకు వేనకడుగు వేస్తుందని చెప్పారు. ప్రభుత్వం జిల్లా ఏర్పాటు చేసే వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాలూ చేయలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల శ్రీనివాస్, బంటు కవిత, వజ్రగిరి అంజయ్య, రాపోలు పరమేష్, దశరథ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 11వ తేదీన ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంగన్వాడీల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి అల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని రైతు వేదిక వద్ద అంగన్వాడి సిబ్బందితో కలిసి సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్ల వెంకటయ్య, అంగన్వాడీ సిబ్బంది శోభ, విజయ, పద్మ ,జ్యోతి, అంజలి ,విజయలక్ష్మి, రజిత, జయంతి, సంపూర్ణ ,పరిపూర్ణ ,రాధిక, సుజాత, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్‌ల సర్వీస్ క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్‌లతో పాటు 19 రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్టంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి జరిగే అంగన్‌వాడీల సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండలో నిర్వహించిన అంగన్‌వాడీల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, ప్రాజెక్టు నాయకులు, శాంతాబాయి, జయ, ప్రభావతి, మహిత, స్వప్న గోపిక, గోవిందమ్మ, రెడ్డిబాయి, కవిత, లావణ్య, జ్యోతి, పద్మ సువార్త, కళావతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనమివ్వాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-హాలియా



అంగన్‌వాడీ సెంటర్ ఏర్పడిన 48 సంవత్సరాలు గడుస్తున్నా వీరికి చాలా జీతం ఇచ్చి బారేడ్ కష్టం చేయించుకుంటున్నారని, వెంటనే వీరికి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరిగిన నిత్యవసరంల ధరలు ఆకాశాన్ని అంటుతా ఉంటే అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు చాలీచాలని వేతనాలు ఇచ్చి ఎట్టి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. టీచర్లు ఆయాలు హక్కుల కోసం ఉద్యమించడానికి సిద్ధమవుతుంటే పాలకులు ప్రభుత్వ అధికారులు నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ నెల 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ ఆయాలు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనేమ్మ, సుగుణమ్మ, రాజేశ్వరి, పద్మలత, వజ్రమ్మ విజయ కృష్ణవేణి సైదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలు అందించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించాలని, అదేవిధంగా కేసీఆర్ రద్దు చేసిన లక్ష రూపాయల రుణాన్ని కోపరేటివ్ బ్యాంకులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పానగల్‌లో ఏర్పాటు చేసిన గొల్లగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించాలని, అదేవిధంగా కేసీఆర్ రద్దు చేసిన లక్ష రూపాయల రుణాన్ని కోపరేటివ్ బ్యాంకులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పీఏసీఎస్ చైర్మెన్ అలకుంట్ల నాగరత్నం రాజు, డైరెక్టర్లు రుద్రాక్షి వెంకన్న, సయ్యద్ హాశం, దోటి అంజయ్య, తక్కెళ్ళ రేణుక, సెక్రటరీ కే.అనంతరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, సూర మహేష్, యాటా శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్, కట్టా వెంకట్‌రెడ్డి, ఆదిరెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ పంచాయతీ రాజ్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలో శనివారం ఇంజనీరింగ్ పంచాయతీ రాజ్ కర్యాలయాన్ని నాగార్జున సాగర్ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి అబ్బిడి కృష్ణరెడ్డి, పాక్స్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జటవత్ రవి నాయక్, మార్కెట్ వైస్ చైర్మెన్ ఆడెపు రామలింగయ్య, కో -అప్షన్ సభ్యుల ఎస్‌కే.భషీర్, పార్టీ ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి, మైనార్టీ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు, ఎస్ కే అబ్బాస్, మండల యూత్ నాయకుడు మెండే సైదులు యాదవ్, మూడవత్ శివాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా కాంతయ్య

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన పొట్టేపాక కాంతయ్యను ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా శనివారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నాగార్జున సాగర్‌లోని అయన నివాసంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి, పీసీసీ డిలిగేట్ మెంబర్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూన్ రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కత్తి ముత్యాల్ రెడ్డి, నక్కల రామాజీరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ఐతగోనీ సతీష్‌గౌడ్, టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తుడుం నరేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని దాసరిగూడెం గ్రామంలో విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో వైద్యశాఖ సిబ్బంది, పంచాయతీ రాజ్‌శాఖ మండల పరిషత్ పంచాయతీ అధికారి బొమ్మ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం కూడా పారిశుధ్య పనులు, ఇంటింటి సర్వే కొనసాగింది. గ్రామంలో ఉన్న మురికి కాలువలలో ఆయిల్ బాల్స్ వదులుట, ఫాగింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. మురికి కాలువలను శుభ్రం చేయడం, చెత్త కుప్పలను తొలగించడం చేశారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓర్సు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) అడవిదేవులపల్లి మండల కన్వీనర్ జట్టంగి సైదులు అన్నారు. పార్టీ పిలుపు మేరకు శనివారం ముదిమానిక్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ సర్వయ్యా, తెలంగాణ గిరిజన సంఘం మండల బాధ్యులు హన్మంతు, జనయ్య, సైదులు, బాల సైదులు, నాగయ్య, సైదులు, అచయ్య సీతారాములు, లింగం తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించాలి


నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత, భూమికోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన ధీరవనిత పేద ప్రజల ఆశయం కోసం ఎర్రజెండా బట్టి దొరలను తరిమికొట్టిన నాటి నైజామును పొలి మెర్లను దాటించినా ఐలమ్మ వర్ధంతి పదవ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు చిట్యాల మండలం అన్ని గ్రామాలలో ఐలమ్మ వర్ధంతిని రజక సోదరులు, సీపీఐ(ఎం), సిపిఐ కార్యకర్తలు అందరూ ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రుద్రారం పెద్దలు ఒక ప్రకటనలో కోరారు.

యూరియా అందజేత

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



సరైన సమయంలో పంటపైర్లకు యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతుండడంతో ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు యూరియా కొరత సృష్టించి అధిక రేట్లకు అమ్ముతుండడంతో ఈనెల ఆరవ తేదీన నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన బ్లాక్‌కు యూరియా అనే కథనానికి కొండమల్లేపల్లిలో స్పందన వచ్చింది. ఈ సందర్భంగా నవతెలంగాణ పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు రైతు సహకార సంఘం కేంద్రం సొసైటీ ద్వారా యూరియాను తెచ్చి రైతులకు రెండు రోజులుగా 60 టన్నుల యూరియాను 450 మంది రైతులకు ఒక్కో రైతుకు మూడు బస్తాల చొప్పున యూరియా అందజేశారు. ఇంకా కొంతమంది రైతులకు యూరియా దొరకక పోవడంతో ఈనెల 11వ తేదీన సోమవారం రోజున రైతు సొసైటీ ద్వారా మిర్యాలగూడ మార్క్ ఫెడ్‌కు యూరియా డీడీలు కట్టి రైతులందరికీ యూరియాను అందజేయనున్నారు. ఈ సందర్భంగా సొసైటీ ద్వారా రైతులకు యూరియా అందజేయడం వలన కొంతమంది రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పులుసు వాగుపై త్వరలో బ్రిడ్జి నిర్మాణం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామం నుండి చింతపల్లి వెళ్లే మార్గంలో తుంగపహాడ్ సమీపంలోని పులుసు వాగుపై చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన కల్వర్టు గత కొంతకాలంగా పూర్తిగా దెబ్బతిని ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎమ్మెల్యే దెబ్బతిన్న కల్వర్టును శనివారం పరిశీలించారు. అతి తొందరలో బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలుపెడతామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు. కల్వర్టును పరిశీలించిన వారిలో ఎమ్మెల్యేతో పాటుగా మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
ఆదివారం | సెప్టెంబర్ 10, 2023 | www.navatelangana.com

బీసీల సింహగర్జనను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పక్షాలు బీసీలకు 60 సీట్లు ఇవ్వాలని, సీఎం సీటు బీసీలకు ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం జిల్లా బాధ్యులు చెనమల్ల నరసింహ, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మోత్కూరి వీరభద్రాచారిలు అన్నారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నేడు హైదరాబాదులో నిర్వహించే బీసీల సింహగర్జన గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బత్తుల ఉపేందర్, తిరుమలగిరి రాధాకృష్ణ, కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బ్రహ్మం, గొల్లపల్లి అనిల్ సంగిశెట్టి గోపాల్,మేకల శ్రీనివాస్, వెంకటాచారి, గోవిందరావు గడియారం శ్రీనివాస్ ,లాయర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏలియాస్‌రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మఠంపల్లి



మండలకేంద్రానికిచెందిన మాజీ సింగిల్ విండో చైర్మెన్ గాదె ఎలియాస్‌రెడ్డి శనివారం మృతిచెందారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళు లులుఅర్పించిన వారిలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయుడు గుండా బ్రహ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

భావితరాలకు దిశానిర్దేశం చేసేది ఉపాధ్యాయులే

•తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు దామెర శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

భావితరాలకు దిశానిర్దేశం చేసే భాధ్యత కేవలం ఒక్క ఉపాధ్యాయ వృత్తికే ఉందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు దామెర శ్రీనివాస్ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదులో, ఉత్తీర్ణతలో,మౌలిక వసతుల కల్పనలో విశేష కృషి చేసి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా శనివారం స్థానిక టీయూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో తనకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమం లో టీయూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఊట్కూరి జానకి రాములు,ధరణికోట రవికుమార్, యర్రంశెట్టి చలమంద రావు,గద్దల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తూరి కిషన్



ప్రసాద్,మామిడి అరవిందు,జిల్లా నాయకులు గన్న శ్రీనివాస్,నోముల వెంకన్న,దంతాల జవహర్,నక్కపోతు శ్రీనయ్య,మహ్మద్ షఫి,కటకం నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేటి నుండి 17వ తారీకు వరకు నిర్వహించే మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండలంలోని చీదెళ్ళ గ్రామంలో వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చిన్నపంగి నరసయ్య, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుర్రం గోపాలరెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, వెన్న వెంకటరెడ్డి, కొండమీది ఎంకన్న, చిన్నపంగి గోపి, కొండమీద గోపయ్య, వెంకన్న, శీను, సైదులు, సంతోష్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : సెప్టెంబర్ 11నుంచి 17 వరకు జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శనివారం సీపీఐ కార్యాలయం ప్రజా భవన్‌లో జరిగిన మండల కార్యవర్గ సమావేశాంలో ఆయన మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ సాధన వరకు జరిగిన అన్ని పోరాటాలకు సీపీఐ నాయకత్వం వహించిందన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ. లక్ష్మి, యల్బోయిన సింహాద్రి , కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, గోరుగంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో స్వాతి హాస్పిటల్‌లో యాక్సిడెంట్ కేర్ సెంటర్‌ను ఎమ్మెల్యే షానంపూడి సైదిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతం శరవేగంగా అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రయివేట్ సంస్థలు అందుబాటులోకి వచ్చినప్పుడు అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ప్రాణాలను నిలబెట్టే ఆసుపత్రులలో అన్ని వసతులు ఉండాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల వైద్య సేవలు అందించాలన్నారు వాణిజ్య పరంగానే కాకుండా సేవా పరంగా ఆస్పత్రులలో సేవలు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజామార్గం

నవతెలంగాణ-కోదాడరూరల్



సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు రాజీ మార్గమే రాజమార్గమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యామ్ సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.భవ్య అన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా శనివారం పట్టణంలోని కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కక్షిదారులు తమ విభేదాలను వీడి కేసులను రాజీ చేసుకోవడం వల్ల గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని అన్నారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం వల్ల కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతాయని అన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని, దానిపై అప్పీల్ లేదని తెలిపారు. ఈ సందర్భంగా 4079 సివిల్,క్రిమినల్ , బ్యాంక్, ఇతర కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, ముల్కా వెంకటరెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు కోదూరు వేంకటేశ్వరరావు, వెంకట చలం, ధనలక్ష్మి, జనీపాష, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టిజెన్స్‌ను జేఎల్‌ఎంలుగా కన్వర్షన్ చేయాలి

•సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్



విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజెన్సును జేఎల్‌ఎంలుగా కన్వర్షన్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో చిత్తలూరి నాగేశ్వరరావు అధ్యక్షతన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్థలలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను జూనియర్ లైన్మెన్‌గా కన్వర్షన్ చేయాలని, పీసు రేటు కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం నెలసరి వేతనాలు ఇవ్వాలన్నారు. ట్రాన్స్కో సీబీడీ, ఎస్ఎంజీ కార్మికులకు గ్రేడ్ వన్ జీతం ఇవ్వాలని సంస్థలోనీ ఉద్యోగ కార్మికులకు ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ అమలు చేయాలన్నారు. ఆర్టిజెంట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 12, 13 తేదీలలో జిల్లా విద్యుత్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని 15వ తేదీన ఇందిరాపార్కు దగ్గర జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కోటగిరి వెంకటనారాయణ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, కార్మికులు కోటగిరి భాస్కర్, కే.బ్రహ్మం, షేక్ జానీ పాషా, సైదిరెడ్డి, నవీన్, రాంబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'ధరలను అదుపు చేయలేని ప్రభుత్వాలు దిగిపోవాలి'

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్



నిత్యావసరాల అధిక ధరలను అదుపు చేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దిగిపోవాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. బీజేపీ మనువాద,కార్పొరేట్ ఎజెండాను అమలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, నాయకులు రేపాకుల మురళి, తుమ్మ కొమ్మయోన, చిన్నం వీరమల్లు ,పాశం వీరబాబు, తురక వీరయ్య, పంగా వెంకటి, దుగ్గి వేణు, అర్జున్‌రావు, రాజు, శంభయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు రాజ్యాంగ వ్యతిరేక చర్య

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను ఖండిస్తూ పట్టణంలో శనివారం పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయ వ్యవస్థ, న్యాయ కోవిదులు ఇట్టి అక్రమ అరెస్ట్ ని కొట్టివేసి చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మూతికి నల్ల గుడ్డ లు కట్టు కొని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. జగన్ చిత్ర పటాన్ని తగుల బెట్టి జగన్ నిరంకుశ పాలన నశించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, నల్లగొండ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొల్లు నరసయ్య చిలుకూరు, మునగాల మండలాల అధ్యక్షులు సాతులూరు గురవయ్య, నాదెండ్ల గోపాలరావు, అనంతగిరి మండల కన్వీనర్ చాపల శ్రీనివాసరావు, వేమూరి సురేష్, గద్దె మురళి, మైకు నాగులు, చింతల కొండలు, మండవ కోటయ్య, రామినేని లవయ్య, గౌని శ్రీనివాస్ గౌడ్, టేకుమట్ల దుర్గారావు, గాడిపర్తి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్ట్ చేసిన ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీడీపీ జిల్లా ఇన్‌చార్జి నియోజకవర్గ బాధ్యులు నాతాల రామ్ రెడ్డి డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసన గా శనివారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ ధరావత్ వెంకన్న నాయక్,కార్యదర్శి నాగయ్య, పార్లమెంట్ మహిళా కార్యదర్శి కారింగుల సైదమ్మ, పట్టణ అధ్యక్షులు గాజుల వెంకన్న, ఏర్పుల లింగయ్య, వీరాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తిని సైదులు, పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమూద్, సూర్యాపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టునకు నిరసనగా శనివారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య , పాతకోటి అర్జున్ , గజగంటి రామారావు పాల్గొన్నారు.



కాళోజి పురస్కారం అందుకున్న ప్రజా కవి జయరాజు

నవతెలంగాణ-గరిడేపల్లి

తెలంగాణ ప్రభుత్వం బాషా, సంస్కృతిక శాఖ తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజి నారాయణరావు 109 వ జయంతి ఉత్సవాలు, కాళోజి పురస్కార అవార్డు రవీంద్ర భారతిలో అందుకున్న ప్రజాకవి జయరాజు గరిడేపల్లి మండలంకి చెందిన సతీష్ డప్పు కళాబృందం ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు, టీమ్ లీడర్ అమరవరపు సతీష్, సుగుణ, మర్త, జ్యోతి, కల్పనా, పద్మకుమారి, వీరమ్మ భువన, శోభన్, సంతోష్, వెంకటమ్మ అపర్ణ, ఎలీషా, సుజాత, వెంకటమ్మ పాల్గొన్నారు.



రైతులకు అందుబాటులో యూరియా

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్

నవతెలంగాణ -ఆత్మకూరుఎస్

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం ఏపూర్‌ని సందర్శించారు. రైతులకు పీఏసీఎస్ నెమ్మికల్ 296 బస్తాలు, ఏపూర్ 666 బస్తాలు, ఎన్‌డీసీఎంఎస్ నెమ్మికల్ 444 బస్తాలు, ఆత్మకుర్ ఎస్ 296 బస్తాలు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి దివ్య , సైదులు,పాల్గొన్నారు.

వివాహిత కనబడుట లేదు

నవ తెలంగాణ -ఆత్మకూరు ఎస్



మండల పరిధిలోని ఏపూరు గ్రామానికి చెందిన గుండ్లపల్లి భవాని(21)నికి తడకమళ్ళ గ్రామానికి చెందిన బాదరబోయిన కోటయ్యతో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహ అనంతరం భవాని తన భర్తతో కలిసి తడకమళ్ళ గ్రామం ఉంటున్నారు. ఈ నెల7న తన భర్తతో గొడవపడి సాయంత్రం 7 గంటల సమయంలో తండ్రి గుండ్లపల్లి వెంకన్న ఇంటికి వచ్చింది. మరునాడు ఉదయం 10 గంటలకు ఇంటి నుండి బయలుదేరి ఏపూరు బస్టాండ్‌లో ఆటో ఎక్కి ఎటో వెళ్లిపోయింది. ఆచూకీ కోసం బంధువుల దగ్గర, చుట్టుపక్కల ఊర్లలో వెతికినా ఎటువంటి సమాచారం లేదు . అని భవాని తండ్రి గుండ్లపల్లి వెంకన్న పిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్ఐ వెంకట రెడ్డి తెలిపారు.

రైతుల రుణమాఫీ కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితం

నవతెలంగాణ -అర్వపల్లి

బీఆర్ఎస్ పార్టీ రైతుల రుణమాఫీ కేవలం పేపర్ చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరు యోగానందచార్యులు అన్నారు. మండలంలోని కొమ్మాల గ్రామంలో కాసర్లపాడు, కొమ్మల గ్రామాలకు చెందిన 150 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో మేడి నరసయ్య కళ్యాణ్ శ్రీను మురళి వెంకన్న రాములు కృష్ణ నరసయ్య యాదయ్య రాజు నర సురేష్‌లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి నర్సింగ శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు మారపాక సత్యం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగ నజీర్ గౌడ్ దాసరి సోమయ్య మహారాజు యాదయ్య లక్ష్మాజి పూర్ణచంద్రారెడ్డి సోమయ్య కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యపరిచిన గొప్ప కవి కాళోజి

నవతెలంగాణ -తుంగతుర్తి

తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్య పరిచిన ప్రజాకవి సామాజిక ఉద్యమకారుడు కాళోజి నారాయణరావు అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తుంగతుర్తి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కాళోజీ జయంతి కార్యక్రమంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ మేరకు తెలంగాణ మాండలికంలో రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప కవి కాళోజీ నారాయణరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, సాహితీ వేదిక సభ్యులు తొట్ల సుధాకర్, మల్లెపాక రవీందర్, శ్రీనివాస్, పరమేష్, తునికి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల జెర్సీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ నందు చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల క్రీడాకారులకు సంబంధించిన జెర్సీని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, డాక్టర్స్ నిరంతరం పనిలో నిమగ్నమై మానసిక ఒత్తిడితో ఇబ్బందులు పడుతుంటారు. ఈ పోటీలు వారిలో మానసిక వికాసమునకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, ప్రీమియర్ లీగ్ కెప్టెన్లు సిద్దిఖ్, చందా శ్రీనివాస్, జబ్బార్, ఖజామియా, సురేష్, అంకిరెడ్డి, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ మాదిగల శత్రువుగా మిగిలిపోతుంది'

నవతెలంగాణ-కోదాడరూరల్

జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టకపోతే బిజెపి మాదిగల శత్రువుగా మిగిలిపోతుందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ అన్నారు. శనివారం పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడతామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందన్నారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టకపోతే బిజెపిపై ఎస్సీల పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య మండల నాయకులు ఒగ్గు ఏసోబు, మునగాల మండల ఇన్చార్జి లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ పట్టణ ఇన్‌చార్జి ఏపూరి సత్యరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కేసులు సత్వర పరిష్కారం జడ్జి శాలిని

నవతెలంగాణ- తుంగతుర్తి

జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ రాచర్ల శాలిని అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఆమె మాట్లాడుతూ ఇరు వర్గాల రాజీమార్గంలోనే కేసుల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. ఈ మేరకు మొత్తం 2,966 కేసులు పరిష్కారం అయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు రాజారాం ,ప్రతాప్ బార్ అధ్యక్షులు కుమారస్వామి ,న్యాయవాదులు వెంకటేశ్వర్లు, రణధీర్, హరిచరణ్, చంద్రమౌళి ,సతీష్ ,నాగరాజు ,రవికుమార్ అనిల్ కుమార్ ,శ్రీనివాస్, మహేష్ కోర్టు పోలీస్ సిబ్బంది తరపున పాల్గొన్నారు.

మెట్ల నిర్మాణం కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని గుట్టమీద నెలకొల్పిన వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఆంజనేయ స్వామి ఆలయం వరకు భక్తుల సౌకర్యార్థం మెట్ల నిర్మాణం కోసం మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు పయ్యముల వెంకన్న,జక్కుల రమేష్, గాదరబోయిన సాంబయ్య, గాదరబోయిన వీరేష్,కొమ్మిడి కిశోర్ రెడ్డి , ముఖేష్, మధు, సైదులు, ట్రైలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీ,ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



పట్టణంలోని వంగపల్లి నర్సయ్య పంక్షన్ హాల్లో బీఆర్ఎస్ నాయకుడు ఈసరపు యాదగిరి మనవరాలు మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీ శ్రీ బడుగుల లింగయ్య యాదవ్ , తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఉపాధ్యక్షుడు కందుకూరు లక్ష్మయ్య మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, నాయకులు గిలకత్తుల రాము గౌడ్, చారి తదితరులు పాల్గొన్నారు.

అబ్బులుగౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- చివ్వేంల



జై గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని అబ్బులు గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని దూరాజ్ పల్లిలో గల ఆలేటి ఆటం వరల్డ్ మానసిక వికలాంగుల అనాథాశ్రమంలో అబ్బులు యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ ఎస్ జిల్లా నాయకులు రామగిరి నగేష్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల పేరుతో డబ్బులు వృథా చేయకుండా పేదలకు సహాయం చేయడం అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం చివ్వేంల, అక్కలదేవి గూడెం గ్రామాలలో కేక్ కట్ చేసి స్వీట్‌లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు నల్లబోతు నాగరాజు, అమరగాని రామన్న, పొడిశెట్టి విజయ్, మండవ నాగరాజు, పుట్ట వెంకన్న,కొంగల రామలింగయ్య,కొంగల ప్రవీణ్,పడిశాల నాగరాజు, వేముల వినోద్, నరేష్ రెడ్డి, నరసింహ, మిర్యాల వాసుదేవరెడ్డి, మహేష్, మనోహర్, రాజేష్, అఖిల్, రవిరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎండీఆర్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎండీఆర్ పాఠశాలలో శనివారం ఘనంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ప్రముఖ కవి కాళోజీనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి ఏవో నర్సిరెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా యాదగిరి

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పరిధిలోని ఈటూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా పెద్దపల్లి యాదగిరి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించగా పెద్దపల్లి యాదగిరి అధిక ఓట్లు సాధించి గెలుపొందినట్లు తెలిపారు. ఆ సంఘం ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి శంకర్ కార్యదర్శిగా గోద దాటి సైదులు డైరెక్టర్లుగా నంగునూరు మంగమ్మ మేడబోయిన యాదమ్మ నంగునూరు ప్రకాష్ నంగునూరు శ్రీనివాస్ నర్ల నరేష్ నంగునూరు సత్తయ్యలు ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొసీడింగ్ అధికారి నాగేశ్వరరావు అసిస్టెంట్ ప్రొసిడింగ్ అధికారి రామచంద్రయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా లక్ష్మణ్

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా పుట్టపాక గ్రామానికి చెందిన బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ నియమించారు.నియామక పత్రాన్ని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ శనివారం అందజేశారు.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ , సీనియర్ నాయకులు దూసరి వెంకటేశం , బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ , బీసీ మహిళ మండల అధ్యక్షురాలు చరక సత్తమ్మ , కొత్త భాను , రావిరాల లోకేష్ , గూడ పవన్ , గజం సునీల్ , గజం దశరథ , గజం ప్రభు , కర్నాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీచైర్మెన్ మహేందర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు మండలంలోని రాఘవపురం కురుమ సంఘం ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని శనివారం రాఘవాపురం కురుమ సంఘం భవనానికి మిగులు బడ్జెట్ 5లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని గొంగడి కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవాపురం , సర్పంచ్, బక్క .రాంప్రసాద్ ,గ్రామ శాఖ అధ్యక్షులు కరికి. మల్లేష్ , బి ఆర్ఎస్ నాయకులు. పరిదే సంతోష్, బండ. శ్రీశైలం , బండ .ఐలయ్యపరిదే బాలయ్య ,కర్రే .బాబు ,మేకల. నర్సయ్య, బండ. పాపయ్య ,మేకల. ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు శాసనసభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి , డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో దొంతిరి ,సోమిరెడ్డి గార్డెను లో రాష్ట్ర ప్రభుత్వం లక్షలోపు రుణమాఫీ పొందిన ఆలేరు నియోజకవర్గం లోని రైతులకు రుణమాఫీ సర్టిఫికెట్ల అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి దశ మిషన్ కాకతీయ పథకం మొదలుపెట్టినప్పుడు రైతుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నియోజకవర్గం లో కేవలం 27 వేల ఎక్కారల పంట పండితే కేసీఆర్ ప్రభుత్వంలో, ప్రస్తుతం రెండు లక్షల ఎకరాలకు చేరిందని వివరించారు. వరి పంట పండించడంలో, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. రైతు బాంధవుడుగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్, రుణం ఎప్పుడు తీర్చుకోలేమన్నారు. నార్మల్ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి. జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్, పో రెడ్డి. శ్రీనివాస్, ఆలేరు , యాదగిరిగుట్ట , పిఏసిఎస్ చైర్మెన్లు మొగలగాని.మల్లేశం, వైస్‌చైర్మెన్ చింత కింది, చంద్రకళ, మురహరి, ఇమ్మిడి రాంరెడ్డి,మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో డీసీసీబీ, ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ మేనేజర్, వసంతరావు,యాదాద్రి భువనగిరి, డిసిఓ, శ్రీనివాసరావు, జిల్లా బ్యాంకు సీఈవో, మదన్మోహన్, ఆలేరు పిఏసిఎస్, సీఈఓ, ఇందూరి వెంకటరెడ్డి, నర్మాక్స్ డైరెక్టర్లు, దొంతిరి, సోమిరెడ్డి,చింతల వెంకటరాంరెడ్డి, గాల్ రెడ్డి, ఏసిఎస్ డైరెక్టర్లు బీసా, కృష్ణంరాజు , ఆరే మల్లేశం, వైస్ చైర్మెన్ మొరిగాడి. మాధవి వెంకటేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోటగిరి పండరి, మార్కెట్ డైరెక్టర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, రైతు, సమన్వయ సమితి అధ్యక్షులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే నిరవధిక సమ్మె

నవతెలంగాణ - భువనగిరి



మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ,పెంచిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేకుంటే ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె తప్పదని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రేం పావని, జంపాల రవీందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ మహాసభ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ముంతాజ్ బేగం, వసంత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 2022 ఫిబ్రవరిలో ప్రకటించిన పెంచిన వేతనాలు ఇప్పటికీ విడుదల చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19,వ తేదీ వరకు అమలు చేయకపోతే 20వ తేదీ నుండి నిరవధిక సమ్మె లోకి వెళ్లనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, మహిళా సమైక్య రాష్ట్ర నాయకులు నలిని, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎం డి ఇమ్రాన్ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, వంట కార్మికులు ముంతాజ్ బేగం, బాగుల వసంత, జిన్న కృష్ణ, మణెమ్మ, బుచ్చమ్మ, తస్లీమా, జమ్మూ మమతా, సంధ్యా, లక్ష్మీ, సువర్ణ, రామాంజ, మంగ, స్వరూప, అనసూర్య, సునీత పాల్గొన్నారు.

రాజవర్ధన్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి తండ్రి తుమ్మల నారాయణరెడ్డి దశదినకర్మ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మెన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సురకంటి వెంకట్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,సర్పంచులు గూడూరు శివశాంత్ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, చీమల కొండూరు సర్పంచ్ జిలుగు సతీష్, పోలేపాక బిక్షపతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేయాలి

నవతెలంగాణ- ఆలేరు టౌన్



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంకోసం మహిళలు కీలకపాత్ర పోషించాలని, భువనగిరి పార్లమెంట్ అబ్జర్వర్, శాంతా ఫిలిఫ్ ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం కాంగ్రెస్ భవనంలో జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన భువనగిరి కోఆర్డినేటర్ పావని, బ్లాక్ మండల పట్టణ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు .రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమాలు, మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం, నియోజకవర్గం, మండల కోఆర్డినేట్లు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ డిక్లరేషన్ పై విస్తృత ప్రచార నిర్వహించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ఎండగట్టాలని సూచించారు. మహిళలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కోఆర్డినేటర్ పావని, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ,అంజమ్మ, మంగమ్మ, స్వరూప పాల్గొన్నారు

ఎమ్మెల్యే టికెట్ కోసం మొగులయ్య దరఖాస్తు

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందినబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తున్న నకిరేకంటి మొగులయ్య శనివారం రాష్ట్ర ఆ పార్టీ కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనంజయ, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, సిఎస్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ తాడూరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 8వ రోజుకు చేరాయి. కలెక్టర్ కార్యాలయం ముందు వంటావార్పు చేసి , బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మంగ పండరి దొమ్మాట భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 10లోపు ప్రభుత్వం స్పందించకుంటే 11వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

కాళోజి జయంతి వేడుకలు

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు ప్రముఖ కవి భాష శాస్త్రవేత్త కాళోజీ నారాయణరావు 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు .జడల అమరేందర్ గౌడ్ వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరగిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన రచనలు ద్వారా ఉద్యమ స్ఫూర్తి కల్గించిన ప్రజా కవి అని కొనియాడినారు కాళోజీ జయంతి తెలంగాణ భాష దినోత్సవం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి. ఎం. సుధీర్ ,పాఠకులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 4218 కేసులు పరిష్కారం

నవతెలంగాణ -భువనగిరి



లోక్ అదాలత్‌లో 4218 కేసులు పరిష్కారం చేసినట్టు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లాఅధ్యక్షులు ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతి దేవి కార్యదర్శి.కె. మురళీమోహన్ వారి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను శనివారం కోర్టు ఆవరణలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న తగాదాలతో కుటుంబం విచ్ఛిన్నం చేసుకోవటమే కాకుండా ఆర్థికంగా, సామాజికంగా క్రుంగి పోతున్నారన్నారు. అదనపు డీసీపీ రవికుమార్ మాట్లాడుతూ రాజీ పడి కేసులను పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్ వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లలో జిల్లావ్యాప్తంగా 42 సివిల్ కేసులు, 4173 క్రిమినల్ కేసులను మొత్తంగా 4218 కేసులను పరిష్కరించించినట్టు తెలిపారు. అంతేకాకుండా ఎస్‌బిఐ, బిఎస్ఎన్ఎల్ వారి బకాయి పడ్డ బిల్లులకు సంబంధించి ఒకే దఫాలో పరిష్కరించుకొనుటకు.ప్రీ లిటిగేషన్ 36 కేసులను ,1070 ఇతర కేసులను మొత్తంగా 5324 కేసులును పరిష్కరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత., స్పెషల్ మెజిస్ట్రేట్ జావిద్, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీసు వి. రవికుమార్ , ట్రాఫిక్ ఎ. సి. పి ప్రభాకర్ రెడ్డి, పి. పి. సత్యనారాయణ, ఎపిపి సౌజన్య న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు

రాజీమార్గమే రాజమార్గం

ఆలేరుటౌన్ : రాజీమార్గమే రాజమార్గమని జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి, సూర.సుమలత అన్నారు. మండల కేంద్రంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షి దారులు వినియోగించుకొవలని మాట్లాడారు. పెద్ద సంఖ్యలో కేసుల పరిష్కారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల. రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్. పద్మయాద గిరి గుట్ట టౌన్ , సీఐ రమేష్, ఆలేరు ఎస్సై , వెంకట శ్రీను, లోక్ అదాలత్ సభ్యులు సంతోషి, పెంట రమేష్, న్యాయ వాదులు గొట్టిపముల. సాయి కృష్ణ, హరి కృష్ణ, మురళీ కృష్ణ పాల్గొన్నారు.

వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణ పనుల ప్రారంభం పై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ -భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణ పనుల ప్రారంభం పై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సమీక్షా సమావేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణ పనులు చేపట్టుటకు లే అవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునర్నిర్మానంలో భాగంగా 481 ఇండ్లను నిర్మించుటకు లేఅవుటను తయారుచేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా 103 పక్కా ఇండ్లు ఉన్నాయని, 336 పెంకుటిల్లు, కచ్చా ఇండ్లను తొలగించుటకు చేపట్టబడు పనులపై చర్చించినట్లు తెలిపారు. వెంటనే 336 పెంకుటిన్లు, కచ్చా ఇండ్లు ఉన్న కుటుంబాలను వారు నివసించుటకు వారికి సంబంధించిన వేరేచోట నివాసం ఉండే వారికి, ఎటువంటి నివసించుటకు ఆధారం లేని వారి వివరాలను మూడు రోజుల్లో అధికారులు గుర్తించాలని ఆదేశించారు .ఇట్టి వివరములను సేకరించుటకు టీములను వేయాలని ఎంపీడీవోను ఆదేశించారు.అనంతరం గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్ర భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు ,ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పంచాయతీ రాజు ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ శంకరయ్య, ఈ డబ్ల్యూ యు ఐడిసి డిజి శివకుమార్, పంచాయతీరాజ్ డిఈ గిరిధర్, ఎంపీడీవో మానే ఉమాదేవి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ తులసీ కృష్ణ ,వార్డు సభ్యులు బొల్లారం రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.



గుంతతో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ- వలిగొండరూరల్

వలిగొండ భువనగిరి ప్రధాన రహదారిపై అక్కంపల్లి గ్రామం వద్ద వెంచర్ సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై నుంచి నీరు ప్రవహించడం వలన రోడ్డు పక్కన పెద్ద గుంత ఏర్పడింది. ప్రయాణికులు ఏమాత్రం చూసుకోకుండా వెళ్లినట్లయితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రోడ్డు పక్కన ఏర్పడిన గొయ్యిని ఆర్ అండ్ బి అధికారులు వెంటనే పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



పెద్దకొండూరులో శ్రీ కంతమహేశ్వరస్వామి బోనాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని పెద్దకొం డూరు గ్రామంలో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంత మహేశ్వరస్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లు, ఆటపాటలు, శివసత్తుల విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యల పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఈ నెల 10న ఆదివారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్టు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘ నాయకులు, ప్రజలు, అధికారులు, అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు.

565 మంది రైతులకు రుణమాఫీ కాపీలు పంపిణీ

నవతెలంగాణ -రాజాపేట

రాజపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం కింద 565 మంది రైతులకు ప్రొసీడింగ్ కాపీలు ఆలేరులోని దొంతిరి గార్డెన్ లో డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి తో కలిసి అందజేసినట్లుపీఏసీఎస్ చైర్మెన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 565 మంది రైతులకు రెండు కోట్ల 1 లక్ష,9 వేల నూట అర్వై ఆరు రూపాయలు మాఫీ అయినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ మదర్ డెయిరీ డైరెక్టర్స్ చింతలపూడి వెంకట్రాంరెడ్డి ,ఆర్కాల గాలి రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, రైతుబంధు అధ్యక్షుడు గౌటే లక్ష్మణ్, మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, సీఈవో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి సీఎన్.రెడ్డి దరఖాస్తు

నవ తెలంగాణ -వలిగొండ రూరల్

శాసన సభ ఎన్నికల్లో భువనగిరి శాసన సభ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన ఆ పార్టీసీనియర్ నాయకులు చిట్టెడి నరసింహ రెడ్డి శనివారం హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పి వి శ్యామ్ సుందర్ రావు, నాగెల్లి సుధాకర్,చిట్టెడి అభిజిత్ రెడ్డి,వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు

- త్వరలో మంత్రికేటీఆర్‌తో శంకుస్థాపన
- ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



పట్టణ అబివృద్ధికి 25 కోట్లు మంజురయ్యాయని త్వరలో మంత్రి కేటీఆర్‌తో శంకుస్థాపన కార్యక్రమం చేపడతామని ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట పురపాలక సంఘానికి రూ.2 కోట్ల 60 లక్షలతో 1 నుండి 12 వార్డ్‌లలో సీసీ రోడ్లకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ మెడబోయిన కాటం రాజ్ యాదవ్, కౌన్సిలర్లు,గౌళీకర్ అరుణ రాజేష్,బూడిద సురేందర్,సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్,ముక్కార్ల మల్లేష్ యాదవ్, దండబోయిన అనిల్ యాదవ్,ఆవుల మమతసాయి యాదవ్,తాల్లపల్లి నాగరాజు గుప్త,బిట్టు హరీష్,బబ్బూరి శ్రీధర్,కోప్షన్ సభ్యులు.పెరబోయిన పెంటయ్య,సయ్యద్ భాభ,గోర్ల పద్మ, యండి రిజ్వనయాకుబ్,బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటెయ్య, నాయకులు గడ్డమిది రవీందర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్,కసావు శ్రీనివాస్ గౌడ్,పాపట్ల నరహరి,పెరబొయిన సత్యం,షిక శ్రీనివాస్,ముఖర్ల సతీష్,గుండ్లపల్లి లింగం,కతేకర్ పవన్,కళ్లెం స్వాతి సంపత్, గడ్డం చెంద్రం, లకన్, గంజి సూర్యనారాయణ, నర్సిరెడ్డి, ప్రవీణ్,నరేష్, ఉదయ్, జమల్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై పెట్టిన కేసులను ఎత్తేయాలి

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెక్కలి ఐలయ్య యాదవ్

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ రాజకీయంగా ఎదుర్కోనే శక్తి లేక ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న చంద్రబాబు నాయుడు పై అనేక పర్యాయాలు దాడులు చేయడం అక్రమంగా కేసులు పెట్టడం జగన్ పతనానికి దారి చూపిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న జగన్ నయవంచక పాలనపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు ఏర్పుల సుదర్శన్, ముత్యాల విజయ్ కుమార్, అవ్వారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త తీవ్రంగా ఖండించారు శనివారం స్థానిక వినాయక చౌరస్తాలో ఏపీ సీఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఆరేపల్లి రాము ,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సిద్దగోని ధనంజయ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్ భువనగిరి మండల్ ప్రధాన కార్యదర్శి కనకరాజు, పట్టణ కార్యదర్శి సైదులు నాయిని విద్యాసాగర్ పాల్గొన్నారు.

మునీశ్వరుని జాతరలో ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని మునిపంపుల గ్రామంలో నిర్వహిస్తున్న మునీశ్వరుని జాతరలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, గ్రామ సర్పంచ్ యాదాసు కవిత, ఎంపీటీసీ కడమంచి సంధ్య స్వామి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు నీల దయాకర్, పోతరాజు సాయి, మామిళ్ళ అశోక్, కూనూరు రవి, కట్ట యాదయ్య ఉడుతల శ్రీనివాస్, మామిళ్ల కుమార్, దోకిపర్తి జానకి రాములు, ఎండి జేమ్స్, ఎండి అస్లాం బేగ్, ఆవుల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రం అభివృద్ధి చెందాలంటేరెవెన్యూ డివిజన్ వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఆలేర్ పట్టణంలో శనివారం రైల్వే స్టేషన్ ఆవరణలో నిరసన తెలిపారు. ఆలేరుకు రెవెన్యూ డివిజన్‌గా ఉండే అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. ఈ నెల 12న ఆలేరు పట్టణం శ్రీ కనకదుర్గాదేవి ఆలయం నుండి ఎం.ఆర్.ఓ. ఆఫీస్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఎంఆర్ఓ ఆఫీస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ సభ్యులు ఆర్. జనార్ధన్, జుకంటి. పౌల్, కల్లెపు. అడవయ్య, చెక్క.వెంకటేష్, సముద్రాల. సత్యం, పసుపునూర్. వీరేశం, తోట. మల్లయ్య , కమిటీ కరి. అశోక్, కటకం. నందం, బందెల. సుభాష్, పస్తాం, ఆంజనేయులు, అయితే.వెంకటేష్, మొరిగాడి. అశోక్, మొరిగాడు. ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కలు పంపిణీ



నవతెలంగాణ -నూతనకల్

గ్రామంలో పంపిణీ చేసిన మొక్కలను నాటి వాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఇంటింటికీ తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పర్యావరణాన్ని రక్షించుకోవచ్చు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

జిల్లాకు అదనంగా వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా

- కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ- సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలోని రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా యూరియా అందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి యూరియా కొరత విషయం తీసుకెళ్లగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించి తక్షణమే జిల్లాకు వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించేలా చర్యలు తీసుకున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. త్వరలోనే జిల్లాకు యూరియా చేరుతుందని, యూరియా కొరత ఉన్న మండలాలకు అవసరాన్ని బట్టి సరఫరా చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు అధైర్యపడొద్దని సకాలంలో యూరియా సరఫరా చేస్తామని పేర్కొన్నారు.

భావిపౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం

- జూలకంటి రంగారెడ్డి
- బ్రహ్మకుమారీస్‌లో ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థుల్లో ప్రేమ, శాంతి, పవిత్రతల దివ్య గుణాల వలె, బావి పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని విద్యార్థులను తీర్చిదిద్ది బావి పౌరులుగా మార్చాలన్నారు. పట్టణంలోని ఈదులగూడా రౌండు వద్ద గల బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో టీచర్స్ సన్మానోత్సవ సభ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మన అందరము బోధించే విద్యతోపాటు సహజ రజయోగ మెడిటేషన్ విద్య కూడా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు నేర్చుకొని పిల్లలకు కూడా నేర్పించడం ఈనాటి సమాజానికి దేశానికి చాలా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా సంతోషంగా



ఉండాలని దివ్య గుణాల ఫోటోను పుష్పగుచ్చాలు ఇచ్చి ప్రతి ఒక్కరికి శాలువాలు కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

చాలీచాలని వేతనాలతో .. ఫీల్డ్ అసిస్టెంట్ల ఇబ్బందులు

- 12769 గ్రామపంచాయతీలో గాను 6564 ఫీల్డ్ అసిస్టెంట్లు
- యాదాద్రి భువనగిరి జిలాలలో గ్రామపంచాయతీలకు గాను 234 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు
- పనిభారంతో ఇబ్బందులు

గ్రామీణ ప్రాంత ప్రజల ఆదాయం మెరుగుపరచడం కోసం, వలసలు తగ్గించడం కోసం 2005లో అప్పటి యూపీఏ-1 ప్రభుత్వం వామపక్షాల సహకారంతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. అందులో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనాలు ఇవ్వకపోవడంతో చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు.

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాష్ట్ర వ్యాప్తంగా 12వేలా 769 గ్రామపంచాయతీలో ఉండగా అందులో కేవలం 6,564 గ్రామాలలో మాత్రమే ఉండడంతో మిగతా 6, 205 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల అదనపు పని భారం ఫీల్డ్ అసిస్టెంట్లపై పడుతుంది.యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 234 ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. ఇటీవల వీఆర్ఏలను ప్రభుత్వం ఇతర శాఖలోనికి బదులు చేయగా ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లోని పనుల భారం మోయాల్సి వస్తుంది. ఉపాధి హామీ కూలీలకు రోజు పని రూ. 200 -270 మాత్రమే పడుతుంది. కూలీలకు సరైన డబ్బులు రాకపోవడంతో వర్షాకాలం సీజన్ కావడంతో బయట ఒక రోజుకు 500 రూపాయలు కూలి దొరుకుతుంది. ప్రజలు ఉపాధి హామీ పనులు చేయడానికి ,మొక్కలు నాటడానికి రావడం లేదు. అధికారులు హరితహారంలో టార్గెట్ పెట్టి మరి ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఇంత పని ఒత్తిడిలో కూడా పనిచేస్తున్నా పెరిగిన నిత్యావసరాల ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. 2020 మార్చిలో సమ్మెకు దిగితే రెండున్నర సంవత్సరాల పక్కకు పెట్టిన ప్రభుత్వం గతేడాది ఆగస్టులో మళ్లీ విధులలో చేర్చుకోగా వారికి పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం లేదు. గత అసెంబ్లీ సమావేశాలలో ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదుకుంటామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా నేటి వరకు కార్యరూపం దాల్చకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నూతన సాఫ్ట్‌వేర్‌తో ఫీల్డ్ అసిస్టెంట్ ఇబ్బందులు

కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి ఇటీవలనే ఎన్ఎంఎంఎస్ అనే కొత్త సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టింది. ఈ సాఫ్ట్‌వేర్‌లో ప్రతిరోజు నాలుగైదు పని ప్రదేశాలలో ఫొటోలు తీసి కంప్యూటర్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. రోజు ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలను సమీకరించడం, ఏడురకాల రికార్డులను రాయాల్సి ఉంటుంది. నర్సరీల నిర్వహణ పనులతో ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక అవస్థలు పడుతున్నారు. కొన్ని గ్రామాలలో సరైన వస్తువులు లేక పని దినాలు నిర్దేశించిన ప్రకారం కాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలలో కోత విధిస్తున్నారు. సరిగ్గా పనులు నిర్వహించలేదనే కారణంతో ఏ,బి1,బి2 విభజించి అరకొర వేతనం ఇవ్వడంతో ఏం చేయాలో అర్థం కాక దిక్కుతోచని పరిస్థితుల్లో నెలకొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్లు

17 ఏండ్లుగా ఉపాధి హామీలో పని చేస్తున్నందుకు పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతున్నారు. లేనియెడల కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.21000 ఇవ్వాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లను పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కోరుతున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి (ఎఫ్‌టి)గా నియమించాలి



ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి

అర్హతను బట్టి ఫీల్డ్ అసిస్టెంట్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా (ఎఫ్‌టి) నియమించాలి. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో అనేక రకాల పనులు నిర్వహిస్తున్నాం. వెంటనే సమస్యలను పరిష్కరించాలి

సూర్యాపేటకు రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

దిన దినం అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైలు మార్గం ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కృష్ణ టాకీస్ ఏరియాలో జరిగిన పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర రాజధానులైన హైదరాబాద్ -విజయవాడ మధ్యలో ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార, వాణిజ్య కేంద్రంగా ఉందన్నారు. సూర్యాపేటకు రైలు మార్గం రావడం మూలంగా సూర్యాపేట ఎంతో అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందన్నారు. మొదటి నుండి సూర్యాపేట వర్తక,వ్యాపార, వాణిజ్య కేంద్రంగా వీరాజిల్లుతుందని తెలిపారు. 20 ఏండ్లుగా సూర్యాపేటకు రైలు మార్గం కావాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నప్పటికీ పాలకులు ఎవరైనా సూర్యాపేటకు రైలు మార్గం తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్రం పట్ల సూర్యాపేట జిల్లా పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న సూర్యాపేటకు రానున్న రైల్వే బడ్జెట్ లో రైలు మార్గం ఏర్పాటు చేయాలన్నారు. సూర్యాపేటకు రైలు మార్గం తీసుకు రాకుంటే ఓట్లు అడిగే నైతిక బీజేపీపార్టీకి లేదన్నారు. ఈనెల 11న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎలుగూరి గోవింద్, పట్టణ కమిటీ సభ్యులు వల్లపు దాసు సాయికుమార్, మామిడి పుల్లయ్య,మామిడి సుందరయ్య,షేక్ జహంగీర్,శశిరేఖ, పిట్టల రాణి, లక్ష్మి, జానకి రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలి

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైం స్కేల్ వెంటనే అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాల వెంకటేశం డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేస్తున్న రిలే దీక్షలు శనివారానికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో వివిధ హోదాలలో పనిచేస్తున్నారని తెలిపారు. ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీ కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం(మినిమమ్ టైమ్ స్కేల్) అమలుచేస్తున్నారని, కావున తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కెజిబివి, యుఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేలును అమలు చేసి ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్



పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలం నారాయణగూడెం, ఆకుపాముల, సీతానగరం గ్రామాలకు చెందిన 182 మంది పేదలకు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 41 మందికి రూ.15లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, ఎంపీపీలు చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేషు, గింజుపల్లి రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెలే కూసుకుంట్ల

నవతెలంగాణ-చండూరు

చండూరు మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయానికి ఖాళీగా ఉన్న శ్రీ శక్తి భవనాన్ని కేటాయించారు. ఆ భవనం అసంపూర్తిగా ఉండడంతో పున నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. శనివారం అ భవనాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శనివారం



సందర్శించారు. ఆర్డీఓ కార్యాలయాన్ని అన్ని విధాల సిద్ధం చేయాలని, పనులు నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ చిలుకూరు రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బుతరాజు దశరథ,, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అన్ని మౌలిక వసతులతోనూ మరో ఊరుగా తీర్చిదిద్దుతాం

- పునరావాసం, మౌలిక వసతుల పనుల శంకుస్థాపన
- ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

అన్ని మౌలిక వసతులతో ఇంకొక ఊరుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో 294 సర్వే నెంబర్‌లో లప్ప నాయక్ తండా వాసులకు పునరావాస, మౌలిక వసతుల పనులు సుమారు 26 కోట్ల 50 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్లు కోల్పోయిన వారికి ఆర్ అండ్ఆర్ ప్యాకేజీతో, 18 ఏళ్ల నిండిన వారితో కలుపుకొని మొత్తం 327 కుటుంబాలకు ప్లాట్లు ఇవ్వనున్నామని తెలిపారు. ఒకప్పుడు లప్ప నాయక్ తండ ప్రజలు పట్టణానికి దూరంగా నివసించేవారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఆదేశాల మేరకు భువనగిరి, యాదగిరిగుట్ట పట్టణాలకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలో లేఅవుట్ చేసి ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చొరవతోనే భూమి నష్టపరిహారం, ఆర్ అండ్ఆర్ ప్యాకేజ్ డబ్బులు చెక్కుల రూపంలో వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య, దాతరపల్లి సర్పంచ్ బైర గాని చిన్న పుల్లయ్య, రాళ్ల జనగాం సర్పంచ్ తెల్జూరి శ్రీశైలం, ఎంపీటీసీ కాల్నే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల బ్యాంక్ మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, సందెల సుధాకర్, జక్క రాఘవేందర్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, కస్తూరి పాండు, వనం రమేష్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డోర్‌టుడోర్ యువజన కాంగ్రెస్



నవతెలంగాణ - భువనగిరి

హాత్ జోడో, బూత్ జోడో డోర్ టు డోర్ ప్రచారం యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో స్థానిక గంజ్ మార్కెట్ యార్డులో, పాత బస్టాండ్ ల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి అసెంబ్లీ యువజన డోర్ టు డోర్ కంపెనీ నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి యనగండ్ల సుధాకర్ భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు ఉపేందర్ సాయి అశోక్. సందీప్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- రేషన్ డీలర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి
- ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ - తిరుమలగిరి



రేషన్ డీలర్ల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తూ వారికి ప్రస్తుతం పెరిగిన ధరలకనుగుణంగా కమిషన్ పెంచిన ఘనత దక్కిందని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ , రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని శుభవార్త ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గస్థాయి రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. గత సమైక్యపాలనలో రేషన్ డీలర్ల వ్యవస్థ అస్తవస్యంగా తయారై కనీసం వారు కుటుంబాన్ని పోషించుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రేషన్ డీలర్లకు కమిషన్ పెంపుతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల వారికి మేలు చేస్తున్న విధంగానే రేషన్ డీలర్లకు సముచిత గౌరవం ఇస్తున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ లాంటి ఫ్రెండ్లీ ప్రభుత్వాన్ని ఎవరు చూడలేదని తెలంగాణకు ముందు రేషన్ డీలర్లకు కేవలం టన్నుకు 200 ఉంటే నేడు ఏడు రెట్లు పెంచి రూ 1400 రూపాయలు ఇస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కుమార్ తో పాటు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి తో పాటు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థినికి అండగా ఎమ్మెల్యే కిశోర్ కుమార్

నూతనకల్ : ఎంబీబీఎస్ లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసి అండగ శాసనసభ సభ్యులు కిషోర్ కుమార్ కల్పించారు శనివారం మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామానికి చెందిన మొండికత్తి ప్రవల్లిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన విద్యార్థినికి తిరుమలగిరి మండల కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో 25000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించి అనంతరం గురుకుల కళాశాల బైపీసీ విభాగంలో విద్యను అభ్యసించి అత్యంత పోటీ పరీక్షలో నీటిలో పొంది సీటు సాధించడం అభినందనీయమని అన్నారు తెలంగాణ రాష్ట్ర అనంతరం కెసిఆర్ ప్రత్యేక కృషితో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్ ఐఐటి తో పాటు మెడిసిన్ సీట్లు కూడా రావడం హర్షణీయం అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య ఎర్ర పహాడ్ గ్రామ ఎంపీటీసీ రజిత లింగరాజు యాదవ్ ,అంజయ్య ,అనిల్ ,మల్లయ్య పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఎలక్షన్ టాక్
ఆదివారం | సెప్టెంబర్ 10,2023 | www.navatelangana.com

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని 20మంది మహిళలకు కుటు మిషన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగాలాయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో యసాని రాజవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ రాజియా సుల్తానా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, రమావత్ మోహన్ కృష్ణ, జావిద్ ముక్తి, తౌఫిక్ ఖాద్రీ, ఇలియస్, బొడ్డుపల్లి కృష్ణ, ఉన్న శ్రీనివాస్, ఇలియస్ పటేల్, అఫ్రోజ్, సలీమ్, జావిద్, పొట్ట మధు, జమిర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్ సాధించి సత్తా చాటిన తిరుమలగిరి మండల ఆణిముత్యం

నవతెలంగాణ- తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన బాంబే డ్రెస్సెస్ షాప్ యజమాని గూడూరు రాజు కూతురు కృత్రిక ఇటీవల జరిగిన నీట్ ఎగ్జామ్ లో ఓపెన్ కేటగిరీలో జనగాం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించడం పట్ల శనివారం పలువురు హర్షం వ్యక్తం చేశారు. తిరుమలగిరి కే గర్వ కారణంగా నిలిచినటువంటి కృతి కకు మున్సిపల్ కేంద్రానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైద్యరంగంలో అనేక పరిశోధనలు చేసి మానవాళికి ఉపయోగపడాలని కోరారు.

ఓటు హక్కు ఆవశ్యకత పై ముగ్గుల పోటీలు

• అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునే విదంగా ఓటు హక్కు అవశ్యకతపై స్వీప్ కార్యక్రమంలో భాగంగా మహిళలచే ముగ్గుల పోటీలు నిర్వహించామని ఆదనవు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లాలోని ముగ్గుల పోటీ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మహిళా సంఘాలు, గ్రామీణ ప్రజలతో ముగ్గుల పోటీ ల కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని 6వ తేదీన గ్రామీణ స్థాయిలో అలాగే తేదీ 7,8 న మండల స్థాయిలో అదేవిదంగా జిల్లా కలెక్టరేట్ నందు 9న జిల్లా స్థాయికి వచ్చిన మహిళలచే ముగ్గుల పోటీలు చేపట్టి ప్రథమ బహుమతి కింద కొడదకు చెందిన యం. పద్మావతి కి రూ.3 వేలు, హుజూర్ నగర్ కి చెందిన యల్. విజయ కుమారి ద్వితీయ బహుమతి కింద రూ.2 వేలు అలాగే సూర్యాపేట కు చెందిన కె. సాయి శ్రీ కి త్రితియా బహుమతి కింద రూ. వెయ్యి తో పాటు అందరికి ప్రశంసా పాత్రలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ వీరబ్రహ్మ చారి, డి.ఆర్.డి.ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ శ్యామ్



సుందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది , మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై చేరికలు

• డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

మంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి యువత మహిళలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో మహేంద్ర యువసేన యువజన విభాగం ఆధ్వర్యంలో వడ్డెర కాలనీ చెందిన యువకులు , సుభాష్ నగర్ మహిళలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో ఎర్రగా పార్టీ కండువాలు కప్పి వారికి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి. జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్, పోరెడ్డి శ్రీనివాస్, పురపాలక సంఘం చైర్మన్ వస్పరి. శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, పుట్ట. మల్లేశం, మార్కెట్



డైరెక్టర్ , కు ండే సంపత్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సీస.మహేశ్వరి, మాజీ ఎంపీపీ, కె.అనసూర్య, జూకంటి. ఉప్పలయ్య , బెదరకోట. దుర్గేష్,పూల శ్రావణ్ జూకాంటి వెంకటేష్, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

• డాక్టర్ జడల అమరేందర్ గౌడ్

నవతెలంగాణ - భువనగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ తెలిపారు ఆదివారం భువనగిరిలో టిఆర్ఎస్ పట్టణ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషిని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యకర్తలు ఐక్యంగా బీఆర్ఎస్‌ను గెలిపించుకోవడం కోసం కృషి చేయాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు పురుషోత్తం రెడ్డి పార్టీ నాయకుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,



బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్ , జిట్ట వేణుగోపాల్ రెడ్డి , వెంకట్ నర్సింగ్ నాయక్ , గుండె గల్ల ఎల్లయ్య , చేన్న స్వాతి మహేష్ , కదారి ఉమాదేవి వినోద్ , కుశంగల రాజు ఎల్లమ్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

• ప్రజా చైతన్య యాత్రలో చలమల

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మునుగోడు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్ర 17వ రోజు శనివారం మండలంలోని పోర్లగడ్డ తండా,రాధానగర్, సీత్యాతండ, బోటిమీదితండా,కడపగండితండా,వాచ్య తండ,గంగ మూల తండా,పల్లగట్టు తాండ,జనగాం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షో లో ఆయన మాట్లాడారు. ప్రజల గోడు తెలుసుకొని పరిష్కారం చేసేందుకే చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.గిరిజన తండాల్లో పంచాయతీ భవనాలు లేక సరైన మురుగునీటిపారుదల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో 40 గిరిజన తండాలో ఉన్నప్పటికీ బస్సు సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజనులు అభివృద్ధి చెందారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు గిరిజనుల కృషి చేయాలి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ



వాంకుడోత్ బుజ్జి, నాయకులు మందుల బాలకృష్ణ,ఎండి అక్బర్ అలీ,నాను, రాజు,కిషన్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణం-నకిరేకల్



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం కేతపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిరుమర్తి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చందుపట్ల గిరి, ఏసు, రాజు, ధనాకర్ ఉల్లెందుల మహేష్, ఊర విజయ్, రాచకొండ అంజి, చింత సుదర్శన్, శాంతి కుమార్, ఏసొబ్, సీమోను, గుండె రమేష్, కందికంటి రాజ శేఖర్, చేను రంజిత్, గుడ్ల శ్రీను, నిమ్మల్ విర స్వామి, ఊర చిన్న నాగయ్య, రాములు, ఊర విజయ్, ఊర అఖిల్ కుమార్, పోరెడ్డి పిచ్చి రెడ్డి, రోపికుంట్ల ఉపేంద్ర చారి, షేక్ అమీర్, బుడిగే సతీష్, మంద ఏసు, నారగోని రాజు, ఊర వెంకట్ నర్సు,ఇర్మయ, ఊర శ్రీరాములు, ఊర నాగయ్య, చందుపట్ల నాగయ్య,ఊర రాములు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ మారం వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, కానుగు యాదగిరి, సర్పంచ్ జనీకి రాములు, ఎంపీటీసీ బుర్రి యాదవ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, మాజీ ఎంపిటిసి దాసరి సునిత, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ మునగ లింగమూర్తి, దాసరి లింగయ్య, మైనార్టీ మండల ఉపాధ్యక్షులు యూసుఫ్అలీ, నాయకులు మునగ రవీందర్, జూలూరి యాదగిరి, ఊర యాదగిరి, ఊర సత్యనారాయణ, నారగోనీ శ్రీను, మైబెల్లి, అర్యోగ్య, శ్రీను, చందుపట్ల రమేష్ పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో శనివారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చింతపల్లి మండలం నెల్వలపల్లి తిరుమల పురం లో 176.99 లక్షల అంచనా వ్యయంతో బిటి రెన్యువల్ రోడ్డు మల్లేప ల్లి మాల్ పి.డబ్ల్యు.డి రోడ్డు 15 కి.మీ 200 మీటర్లు నుండి నెల్వలపల్లి వరకు , గడియ గౌరారం హరిజన పురం లో 256.99 లక్షల రూ. ల అంచనా వ్యయం తో బీటీ రెన్యువల్ రోడ్ మల్లేపల్లి మాల్ పీడబ్ల్యుడి రోడ్ 18 కి.మీ 600 మీటర్ల నుండి హరిజనాపురం వరకు, చింతపల్లి మండలం చింత పల్లి గ్రామం లో 1529 లక్షల వ్యయంతో ఆర్ అండ్ ఆర్ కాలనీ మౌలిక వసతుల కల్పనలో భాగంగా నర్సిరెడ్డి గూడెం సిసి రోడ్, డ్రైనేజీ, నీటి వసతి, కమ్యూనిటీ హాల్, అంగన్వాడి భవనం నిర్మాణ పనులకు రాష్ట్ర విద్యుత్ మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, స్థానిక ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్ శాసనసభ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గంజి వివేకానంద కోరారు. శనివారం హైదరాబాద్ నాంపల్లి లోని భాజాపా రాష్ట్ర కార్యాలయంలో నకిరేకల్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలనిదరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, చిట్యాల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోడిగే లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ లు చెరుకు ప్రవీణ్, నర్సింగ్ వెంకటేష్,పాపని వాసుదేవ్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

• ఎస్ఐ అజ్మీరా రమేష్

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్ర పరిరక్షణ కృషి చేస్తానని పెద్దవూర నూతన ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శనివారం నవతెలంగాణతో ముఖాముఖి ఆయన మాట్లాడారు.



స్టేషన్ పరిధిలో ఎన్ని సమస్యత్మాక గ్రామాలు ఎన్ని ఉన్నాయి?

పెద్దవూర స్టేషన్ పరిధిలో తుంగతుర్తి, గేమ్యానాయక్ తండా,పాల్తీ తండా, గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో ఎలాంటి అవాంచ్నీయసంఘటనలు జరుగకుండా పోలీస్ నిఘా ఉంచాము.

స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు ఎలా ఉంది?

స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు గతంలో కంటే ఇప్పుడు తగ్గినట్లు మాసిబ్బంది ద్వారా తెలిసింది. నిరంతరం పోలీస్ అప్రమత్తంగ ఉంటున్నారు.

ట్రాఫిక్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు ?

ట్రాఫిక్ నియంత్రణలో గట్టి చర్యలు తీసుకోబోతున్నాము. మండల కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రయత్నాలు చేస్తాం. రోడ్లపై ఆటోలు, కార్లు, లారీలు ఎక్కువ సేప ఆపకుండా చూస్తాము. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపడతాము.

రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?

రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వాహనదారులకు అవగాహన కల్పిస్తాము. ముఖ్యంగా లైసెన్స్ లేకుండా

వాహనా నడిపితే ఎంవీటీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తాం.

ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఏమిటి?

ఫ్రెండ్లీ పోలీసుల అంటే ప్రజలకు పోలీసులంటే భయం లేకుండా సమస్యలు నిర్భయంగా చెప్పేలా చేయడం ఫ్రెండ్లీ పోలీస్ అందులో భాగంగా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ఫిర్యాదులదారుల నుంచి వస్తున్న సమస్యలు పరిష్కరిస్తాం.

గ్రామాల్లో వీపీఓల పనితీరు ఎలా ఉంది?

ప్రతి గ్రామంలో వీపీఓల వల్ల ప్రజలతో పోలీసుల మధ్య సత్సంబంధాలు పెరిగాయి. స్వచ్చందంగా ప్రజలే గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యక్రమాలు, ఇసుక అక్రమ రవాణా, పేకాట, వంటి వాటిపై పిర్యాదులు వస్తున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణలో వారు భాగస్వాములవుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీని నివారణకు కేసులు నమోదు చేస్తాము. 1000 నుంచి 2000 వేల వరకు జరిమాన కూడా విధిస్తున్నాము.

ఇసుక, అక్రమ రవాణ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు ?

రెవిన్యూ అధికారులు ఇచ్చిన ఇసుక రవాణా అనుమతులను అడ్డుపెట్టుకొని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. పోలీస్ వారి నిఘా ఉంచుతాము. తద్వారా కేసు నమోదు చేస్తాం. చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటాం.

స్టేషన్‌లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టబోతున్నారు?

గతంలో ఉన్న మాదిరి గానే మండలంలో ఉన్న గ్రామాల్లో జనమైత్రి పోలీస్ వారి ఆధ్వర్యంలో మహిళల వేధింపులు, వివక్ష, రోడ్ల భద్రత, మూఢనమ్మకాలపై కళాకారులచే కళాజాత లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం.

వినాయక ఉత్సవాలను ఎలా జరుపుకోవాలని సూచిస్తున్నారు.

వినాయక ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేదు. ఎవరికీ ఇబ్బంది కలుగకుండా నిమజ్జనం చేసుకోవాలి. నిబంధనలు ఉపక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

చివరగా ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి ?

మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానితులు సంచరించినట్లు కనిపిస్తే...100 కు ఫోన్ చేయాలి. కొత్త వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని మనవి. అందరు ప్రశాంత వాతావరణంలో మెలగాలి. ట్రాఫిక్ నిబంధన పాటించాలి లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు. ముఖ్యంగా చిన్నపిల్లలకు మైనార్టీ తీరని పిల్లలకు వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాము.



కాంగ్రెస్ నాయకులు అయోమయానికి గురి కావొద్దు

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వారు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులను సంప్రదిస్తూ నేను కాంగ్రెస్‌లోకి వస్తున్నానంటూ క్యాడర్‌ను అయోమయానికి గురి చేస్తున్న పరిస్థితిని కాంగ్రెస్ నాయకులు ఎవరూ నమ్మవద్దని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్‌లో కొత్తగా చేరికల గురించి ఏనాడు ప్రస్తావించలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ క్యాడర్ అంతా అమాయకులు కారని, కాంగ్రెస్ పార్టీలో సమర్థ నాయకత్వం క్యారెక్టర్ కలిగిన, ఆర్థిక స్తోమత కలిగిన నాయకులు ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్న వారి అవసరం కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు, కార్యకర్తలకు లేదన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఎలా గెలిపించుకోవాలో మాకు తెలుసని, మీ ఇద్దరి పాలనలో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. ఇకనైనా మైండ్ గేమ్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటానికి మతం రంగు పులమడం సిగ్గుచేటు

• శాసనసభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం)తో కలిసి వస్తే కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తాం

• సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భూమికోసం,భుక్తి కోసం దొరలు భూసాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ మతంరంగు పులమడం సిగ్గుచేటని సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో మాగ్దుమ్ భవనంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నైజాంకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ అగ్నికణంగా మారిందన్నారు. భూస్వాములు జమీందారులు నిజాం తొత్తులుగా ఉండి ప్రజలను పీల్చి పిప్పి చేస్తుంటే తెలంగాణ యావత్తు సమాజం దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ అమరత్వంతో ఆనాడు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి మాగ్దుమ్ మోహినుద్దీన్ పిలుపునందుకొని నిజాంకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని గుర్తు చేశారు. నైజాముకు తొత్తులుగా ఉన్నవాళ్లే ఇప్పుడు బీజేపీ ముసుగులో మతం రంగు పులిమితే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. తెలంగాణలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణంతో తడిసి ముద్దయి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. ప్రపంచ చరిత్రలో లిఖ్కించబడ్డ చరిత్రను అమీషాతో బిజెపి బహిరంగ సభ పెట్టడం చరిత్ర క్షమించదు అన్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపికి అనుకూలంగా ప్రయాణించి కమ్యూనిస్టు పార్టీలకు దూరం కావడం జరిగిందని, మునుగోడు ఉప ఎన్నికలు అడ్డం పెట్టుకొని ప్రభుత్వాన్ని అస్థిర పరిచే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తే సిపిఐ, సిపిఎం కలిసి బిజెపిని ఓడిస్తే నేడు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీజేపీకి లొంగిపోవడంతో ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. కమ్యూనిస్టులు ఒంటరి వారు కాదు. తాత్కాలికంగా దెబ్బతిన్న ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. కలిసి వస్తే కాంగ్రెస్ ను కలుపుకొని పోటీ చేస్తామని, దేశవ్యాప్తంగా ఇండియా కూటమి



ముందుకుపోతున్న తరుణంలో బిజెపి భయపడుతుందని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి లాంటి పథకాలు అధికార పార్టీకి చెందిన కార్యకర్తలకు నాయకులకె చెందుతున్నాయని విమర్శించారు. ఈనెల11 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జరుగుతుందని అందులో భాగంగా 11వ తేదిన నల్లగొండ జిల్లాలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద సాయుధ పోరాటం వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 17న హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తల్లిని రావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి లోడింగి శ్రవణ్ కుమార్, ఉజ్జిని యాదగిరిరావు, బొడ్డుపల్లి వెంకట్ రమణ, బంటు వెంకటేశ్వర్లు బోల్గురి నరసింహ, తిర్పారి వెంకటేశ్వర్లు, ఆర్.అంజచారి, పబ్బు వీరస్వామి నల్పరాజు రామలింగయ్య పాల్గొన్నారు.